జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 5-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 120 పేజీలు: 8 వెల: రూ.7


# మేము సైతం..




***వరదబాధితులకు అండగా శ్రీకాకుళంవాసులు * విజయవాడకు ఆహార కిట్లను పంపించిన రెడ్‌క్రాస్ జిల్లా ప్రతినిధులు * సీఎం సహాయనిధికి పలువురు ఆర్థికసాయం * అభినందించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 4 (వార్త):** విజయవాడ వరద బాధితులకు అండగా ఉండేందుకు శ్రీకాకుళం జిల్లావాసులు ముందుకొస్తున్నారు. తమ వంతు ఆర్థికసాయం అందిస్తు మానవతను చాటుకుంటున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం శాఖ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో రిలీఫ్ మెటీరియల్ రథాన్ని విజయవాడ కు పంపించారు. ఈ రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలు వెలకట్టలేనివన్నారు. సేవలకు ప్రతిరూపం ఇండియన్ రెడ్‌క్రాస్ అని చెప్పారు. అలాగే న్యూ సెంట్రల్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల ద్వారా అందించిన సేవలను గుర్తిస్తూ జూనియర్ రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. వరద బాధితుల కోసం మనం ఎంత చేసినా తక్కువేనన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ సుమారు రూ.5,50,000 విలువ చేసే 12వేల లీటర్ల తాగునీరు, పది కార్టన్ల బిస్కెట్స్, వంద దోమతెరలు, ఐదు వందల ఆహారపు కిట్లు, దుప్పట్లు, తువ్వాళ్లు, తదితర సరుకులను పంపిస్తున్నామన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి ధనరూపేణ, వస్తు రూపేన అండగా నిలిచిన ఎంవి రమణ మూర్తి వెల్ఫేర్ సొసైటీ, సి.వి నాగజ్యోతి వెల్ఫేర్ సొసైటీ, మళ్ళా కళ్యాణ్ చక్రవర్తి కుటుంబ సభ్యులు, న్యూ సెంట్రల్ స్కూల్, డా.సోమేశ్వర రావు, వరం చారిటబుల్ ట్రస్ట్, దుర్గ ధీరజ్ చారిటబుల్ ట్రస్ట్, డా.నిక్కు అప్పన్న, బి. చిన్మయ రావు, రాజాం పొట్ట చిట్టిబాబు, కిరణ్, సీనియర్ సిటిజన్ తదితరులు సహకారం అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ బి.మల్లేశ్వర రావు, ట్రెజరర్ కె.దుర్గ శ్రీనివాస్, ఇంటర్నల్ ఆడిటర్ వైకుంఠరావు, ఎంసీ మెంబెర్స్ పి.శ్రీకాంత్, చక్రవర్తి, కళ్యాణ్, అకౌంట్స్ మేనేజర్ బి.సతీష్ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, జాతీయ అవార్డు గ్రహీత పి.చైతన్య కుమార్, ప్రతినిధులు నంది ఉమా శంకర్, నారా హర్షవర్ధన్, కోఆర్డినేటర్ ఉర్లం శివతేజ, జెఆర్సీ, వైఆర్సీ విద్యార్థులు, బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ రూ.25వేలు సాయం

తుఫాన్ బాధితులకు అండగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అండగా నిలవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. రూ.25 వేల చెక్కు సిఎం రిలీఫ్ ఫండ్‌కు లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెంట్రల్ మెంటర్ నటుకుల మోహన్, మార్కెటింగ్ చైర్మన్ ఉర్లం శివతేజ, సభ్యులు గుత్తు చిన్నారావ్, డా.పైడి ప్రదీప్ పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధికి రిటైర్డు తహశీల్దార్ పదివేలు సాయం

విజయవాడ వరద ముంపు బాధితులకు తనవంతుగా రూ. పది వేల ఆర్థిక సహాయాన్ని విశ్రాంత తహసిల్దార్ సిహెచ్ సుభాషిని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు అందజేశారు. రిటైర్డ్ రెవిన్యూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత అదనపు జాయింట్ కలెక్టర్ పి రజనీకాంతరావుతో కలిసి బుధవారం ఆమె ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు.




## రామకృష్ణాపురంలో వైద్య శిబిరం

జలుమూరు, సెప్టెంబరు 4(వార్త): రామకృష్ణాపురంలో అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. జ్వరాలతో బాధపడుతున్న రోగులకు పరీక్షలు చేశారు. మందులు అందించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. అందరూ కాచి వడబోసిన నీళ్లు తాగాలని, దోమతెరలు వాడాలని సూచించారు. సూపర్‌వైజర్ మోహనరావు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# శిలాఫలకంపై పేర్లు తొలగింపు అన్యాయం

మందస, సెప్టెంబరు 4(వార్త): సాబకోట పంచాయతీ బలియాసాయి అనే గిరిజన గ్రామానికి రహదారి నిర్మాణానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇటీవల శంకుస్థాపన చేశారు. అయితే ఆ శిలాఫలకంపై ఉన్న ఎమ్మెల్సీల పేర్లు, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల పేర్లను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు సవర రాము, సవర కృష్ణమూర్తి, విజయ్, బాబురావు, శ్యామ్, చిన్నారావు సంఘటనా స్థలానికి చేరుకొని శిలాఫలకాన్ని పరిశీలించారు. శిలాఫలకం పై పేర్లు తొలగించడం అప్రజాస్వామికమని, అన్యాయమన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే టీడీపీ స్థానిక నాయకులు ఇటువంటి దుశ్చర్యకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

## సమస్యలను పరిష్కరిస్తాం



నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త): నరసన్నపేట మండలం నారాయణవలసలో సర్పంచ్ పంగ బావాజీనాయుడు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు రోడ్లు బాగు లేవని, మురికి నీరు ఎక్కడకక్కడే నిల్వ ఉంటుందని తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్ ఈ పనులన్నింటినీ వారం రోజుల్లోగా పరిష్కరిస్తామన్నారు.

# వరద బాధితుల సహాయార్థం నిధుల సేకరణ



కొత్తూరు, సెప్టెంబరు 4(వార్త): విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మెట్టూరులో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో కృష్ణా జిల్లాలో వరదల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న ప్రజానీకాన్ని ఆదుకోవాలని భావనతో వరద బాధితుల సహాయార్థం నిధులు సేకరిస్తున్నామన్నారు. రూ.3020లు వసూలు చేశామని, ఈ మొత్తాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీకి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, ఎస్.తెల్లన్న, రమేష్, లక్ష్మణరావు, జనార్దన్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన



నరసన్నపేట, సెప్టెంబరు 4 (వార్త): మాకివలస, కిళ్ల, దేవాది పంచాయతీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఎంపీడీవో బొడ్డేపల్లి మధుసూదనరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని ఆదేశించారు. క్లోరినేషన్ కూడా చేపట్టాలని సూచించారు.

# ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**గిరిజన విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, పెన్నుల పంపిణీ**

మందస, సెప్టెంబరు 4(వార్త): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సంబరాలు మందస ప్రాంతంలో కొనసాగుతున్నాయి. జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి దిలీప్ కుమార్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్-ఒడియా సరిహద్దు (ఏఓబీ)లోని బుడారిసింగి పంచాయతీ ఎగువన గల బలియాబడ అనే గ్రామంలో పవన్ పుట్టినరోజు వేడుకలు జరిపారు. గిరిజన విద్యార్థులు, పిల్లలకు దుస్తులు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన సైనికులు దున్న హరికృష్ణ, మట్ట ధర్మ, గేదెల రమణ, లోకేష్, భరతవర్ష ప్రతినిధులు ముక్కల నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



బలియాబడలో గిరిజన పిల్లలకు దుస్తులు, పెన్నులు, పుస్తకాలు అందజేస్తున్న జన సైనికులు

## సీజనల్ వ్యాధులపై అవగాహన



జలుమూరు, సెప్టెంబరు 4(వార్త):పెద్దదూగాం పంచాయతీలో స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించామని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ చిన్న రాజులు తెలిపారు. బుధవారం ఆయన.. వైద్య సిబ్బందితో కలిసి పంచాయతీలో పర్యటించారు. వ్యాధులు వస్తే ఆశ వర్కర్లను తెలియజేయాలని సూచించారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే పీహెచ్‌సీకి రావాలని కోరారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎంఈవో

నరసన్నపేట, సెప్టెంబరు4(వార్త):నరసన్నపేట మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని ఎంఈవో ఉప్పాడ శాంతారావు కోరారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వానపత్రం అందించారు. కార్యక్రమంలో సీఆర్ఎంటీలు బి.గిరిధర్, పెద్దవాడు, అకౌంటెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అంపలాంలో మెగా రక్తదాన శిబిరం

పోలాకి, సెప్టెంబరు 4(వార్త) : పోలాకి మండలం అంపలాం గ్రామంలో పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందుపిల్లి దండాసి, జిల్లా సంయుక్త కార్యదర్శి వారధి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## విజయవాడ బాధితులకు అండగా సత్యవరం వాసి

నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త): నరసన్నపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన రాజారావు విజయవాడ వరద బాధితులకు సహాయక చర్యలు అందించేందుకు బయలుదేరారని ఆ గ్రామ పెద్ద జగదీశ్ పంతులు తెలిపారు. తమ గ్రామం నుంచి ఇంతటి మంచి కార్యక్రమానికి వెళ్లిన ఆయనకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఎవరికి తోచిన సహాయ, సహకారాలు చేసేందుకు విజయవాడ వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మొక్కలు నాటిన ఎంఈవోలు



నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త): వనమహోత్సవ వారోత్సవాలలో భాగంగా కలాం గ్రామంలోని పాఠశాల ఆవరణలో బుధవారం ఎంఈవో-1 శాంతారావు, ఎంఈవో -2 దాలినాయుడు మొక్కలు నాటారు. ప్రతి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని కోరారు.విద్యార్థులకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు.

## నేడు మందసలో ఎమ్మెల్యే శిరీష పర్యటన

మందస, సెప్టెంబరు 4(వార్త): మందస మండలంలో పలు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే గౌతు శిరీష పర్యటిస్తారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన తెలిపారు. ఉదయం 10 గంటలకు రాధాకృష్ణపురం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తారన్నారు. భైరిసారంగపురంలోని ఎంపీపీ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. సిద్ధిగాం గ్రామంలో పౌర సరఫరాల దుకాణం(రేషన్ షాప్) ప్రారంభిస్తారని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## బొరిగివలసలో 'పోషణ్ మహా ఉత్సవాలు'



నరసన్నపేట, సెప్టెంబరు 4 (వార్త) : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోషన్ మహా కార్యక్రమాలను చేపడతామని నరసన్నపేట ఐసీడీఎస్ పీవో నాగమణి తెలిపారు. బొరిగివలస పంచాయతీలో బుధవారం సూపర్‌వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమ ణమ్మ మాట్లాడుతూ తల్లి, బిడ్డ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.

## బుడితిలో ఆక్రమణల తొలగింపు



సారవకోట, సెప్టెంబరు 4 (వార్త) : బుడితి పంచాయతీలో ఆక్రమణలను పంచాయతీ అధికారులు తొలగించారు. మురుగు కాలువలను కప్పేస్తూ దుకాణాలను నిర్మించడంతో కూల్చివేస్తున్నట్లు సర్పంచ్ పొన్నాన శంకర్రావు తెలిపారు. ఈ మేరకు కొందరు ఆక్రమణలను వారికి వారే తొలగించుకున్నారు. మరికొందరు ఆక్రమణలు తొలగించకపోవడంతో అధికారులు రంగంలోకి దిగి తొలగించారు. ఈ సందర్భంగా స్వల్పస్థాయి ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

## అసంపూర్తిగా తాగునీటి బోరు

సారవకోట, సెప్టెంబరు 4 (వార్త) : సారవకోట మండలం అలుదు పెద్దవీధిలో మంచినీటి బోరుకు హెడ్ బిగించకపోవడంతో తాగునీటి కోసం స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. బోరు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా హెడ్ బిగించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదీకాక ఇక్కడున్న మంచినీటి పథకం మోటారుకు ఉన్న విద్యుత్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు కోసేశారు. దీంతో తాగునీరు అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అధికారుల్లో..

# చెత్తశుద్ధి ఏదీ!

- మందకొడిగా ఇంటింటా చెత్త సేకరణ
- రోడ్లపైనే పేరుకుపోతున్న చెత్త కుప్పలు
- దుర్వాసనతో ప్రజల సావాసం
- రోగాలతో తిప్పలు
- కొరవడిన చర్యలు
- పారిశుధ్యలేమితో కొట్టుమిట్టాడుతున్న పల్లెలు



సంతబొమ్మాళిలో రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త

(సంతబొమ్మాళి-వార్త)

సంతబొమ్మాళితో పాటు పలు గ్రామాలలో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా సాగుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య నిర్వహణ చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం, పాలకమండలి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు దుర్వాసనతో సావాసం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలో చాలా చోట్ల ఇంటింటా చెత్త సేకరణ మందకొడిగా సాగుతోంది. చెత్తలు రోడ్లు పక్కన పారవేయడంతో కంపు కొడుతున్నాయి. గాలికి పాలిథిన్ సంచులు, డిస్పోజబుల్ గ్లాసులు, కాగితాలు ఇళ్ల ముందుకు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇంటింటా చెత్త సేకరణ నూటికి నూరు శాతం చేపట్టి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం తరచూ చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టడం లేదు. అందుకు సంతబొమ్మాళి గ్రామ ప్రారంభంలో, బోరుభద్ర, దండుగోపాలపురం, నౌపడ తదితర గ్రామాలలో ఎక్కడికక్కడ ఉన్న చెత్తకుప్పలే నిదర్శనం. ఇటీవల నిర్వహిస్తున్న డ్రై డే.. ఫ్రైడే సందర్భంగా చెత్త కుప్పలను డంపింగ్ యార్డులకు తరలించకుండా అక్కడే కుప్పగా పోసి కాల్చి వేయడంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పరిసరాల్లో ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో సుమారుగా అన్ని గ్రామాల్లో చెత్త కుప్పలు పేరుకుపోతుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామాల్లో రహదారులను డంపింగ్‌యార్డులుగా ఉపయోగించడంతో, కుక్కలు వాటిని పీకి మరింత అధ్వానంగా చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెత్త కుళ్లిపోతోంది. దీంతో దోమలు ఈగలు వాలి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలను వ్యాపింపజేస్తున్నాయి. పత్రికలలో కథనాలు వస్తే తూ తూ మంత్రంగా బ్లీచింగ్ చల్లి పంచాయతీ వారు చేతులు దులుపుకుంటున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.

## కలెక్టర్ దృష్టికి మందస సమస్యలు



మందస, సెప్టెంబరు 4 (వార్త): మందస సమస్య లను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ దృష్టికి తీసుకెళ్లి నట్టు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ కుమార్ పాణిగ్రాహి చెప్పారు. బుధవారం పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కి వచ్చిన ఆయనకు మందసలోని పారిశుధ్యం, అపరిశుభ్రత పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని వివరించామన్నారు. పారిశుధ్య పనులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తక్షణం చేపట్టాలని కోరామన్నారు. ఇటీవల సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలకు దారి తీసే అపరిశుభ్ర పరిసరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సరైన వ్యవస్థ లేదని, షెడ్యూల్ 4 ప్రకారం పొల్యూషన్ బోర్డు మార్గ దర్శకాలను పాటించడం లేదన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను నేలలో విసిరేయడంతో జల, వాయు కాలు ష్యం ఏర్పడుతోందన్నారు. తక్షణమే పరిష్కరించకపోతే ముఖ్యమైన ఆరోగ్య ప్రమాదంగా మారే అవకాశం ఉందని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్‌కు ప్రత్యేక మైన వ్యవస్థను తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో దువ్వాడ వంశీ చౌదరి, దున్న హరికృష్ణ పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల అభివృద్ధికి మొక్కల పంపిణీ



నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటలను అభివృద్ధి చేసే దిశగా మొక్కలను ఉచితంగా అందజేస్తున్నామని నరసన్న పేట ఏపీవో కె.యుగంధర్ తెలిపారు. బుధవారం స్థానిక మండలానికి 540 కొబ్బరి, 178 మామిడి మొక్కలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా వాటిని పంపిణీ చేశారు. వర్షాకాలంలో వీటిని వేయడంతో వాటి సంరక్షణ సులభతరమవుతుందని, వీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

## ఈ పంట నమోదు



నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త): నరసన్నపేట మండలంలో ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేస్తున్నారని వ్యవసాయ శాఖ అధికారి పి. సునీత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సహాయకులు రైతు సేవ కేంద్రాల పరిధిలో ఈ పంట నమోదుతో పాటు ఈ కేవైసీ కూడా చేపడుతున్నారన్నారు. ఈ 15వ తేదీ నాటికి పూర్తి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

## మురుగు కాల్వలపై పలకలు

నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త): లుకలాం పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు కాలవలపై సిమెంట్ పల కలు ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి ముకుంద రావు తెలిపారు. రెండు రోజులుగా పారిశుధ్య కార్యక్రమాలను పంచాయతీలో నిర్వహిస్తున్నామన్నారు.



జాతీయ
శ్రీకాకుళం

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందన

**హిరమండలం, సెప్టెంబరు 5(వార్త):** గురుపూజోత్సవం పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలుగా హిరమండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులు ఎంపికయాయ్యరని మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో పిండ్రువాడ కాలనీ ఎంపియుపి పాఠశాల ఎస్జీటి పల్లి రాంబాబు, తంప జెడ్పీహెచ్ఎస్ నుంచి ప్రధానోపాధ్యాయుడు సీపాన రామకృష్ణ, చిన్నకోరాడ ఎంపీపీ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు కరణం నాగరాజు, కోరాడ కాలనీ ఎంపియుపి స్కూల్ నుంచి ఎస్జీటి నార శంకరరావు ఎంపికయ్యారన్నారు. వీరిని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఎంపీపీ తూలుగు మేనక, జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు, ఎంపీడీవో బి.శైలజ అభినందించారు.



### నౌపడ పీహెచ్‌సీలో.. ఎఫ్ఎన్‌వోలే..

## ల్యాబ్ టెక్నీషియన్లు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్4(వార్త):** నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎన్ఓ (ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ)లు ల్యాబ్ టెక్నీషియన్లుగా మారారు. ల్యాబ్ టెక్నీషియన్‌గా మారి రక్త పరీక్షలు చేస్తున్నారు. ఈ పీహెచ్‌సీలో ఎఫ్ఎన్ఓ ఓపిలు చూస్తారు.. ఇంజక్షన్లు ఇస్తుంటారు.. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యాధికారులు ఎవరు అర్థం కాక కొన్ని సందర్భాల్లో అనుమానాలు వ్యక్తం చేస్తుంటారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు కాకుండా ఇతర సిబ్బంది ఓపీలు చూస్తుంటారని, వైద్యాధికారులు మాత్రం చూడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై గతంలో డీఎంహెచ్‌ఓకు స్థానికులతో పాటు రోగులు కూడా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. బుధవారం లాబ్ టెక్నీషియన్ సెలవులో ఉన్నప్పటికీ కొంతమందికి ఎఫ్ఎన్ఓ లాబ్ టెక్నీషియన్‌గా మారి రక్త పరీక్షలు చేయడంతో అనుమానం వచ్చిన కొంతమంది కెమెరాలో బంధించారు. టెక్నీషియన్ గత కొద్దిరోజులుగా సెలవులో ఉండడంతో ఎఫ్ఎన్ఓ రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నౌపడ పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రమే దిక్కు. అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తున్న రోగులు పట్ల అక్కడి డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించి అర్హత లేని వారితో వైద్యం ఇప్పిస్తున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోగ్య కేంద్రంలో అర్హత లేని వారే రోగులకు ఇంజక్షన్ చేయడం, గ్లూకోజ్ ఎక్కించడం, డ్రెస్సింగ్‌లు చేయడం వంటివి చేస్తున్నారని రోగులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై డీఎంహెచ్‌వోను వివరణ కోరగా ఎఫ్ఎన్ఓ ఓపి చూడకూడదని, ఇంజక్షన్లు వేయరాదన్నారు. హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలకు ఏఎన్ఎం ఎఫ్ఎన్ఓ లకు ట్రైనింగ్ ఇచ్చారు కనుక చేయవచ్చన్నారు.

### ఎరువులు బ్లాక్ చేస్తే...

## డీలర్ల లైసెన్సులు రద్దు

* లక్ష్యం మేరకు ఎరువులు పంపిణీ పూర్తి
* కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* జిల్లా అధికారులతో సమీక్ష



**శ్రీకాకుళం, సెప్టెంబరు 4(వార్త):** ఈ సీజన్లో ఎరువుల పంపిణీ జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా జరుగుతోందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ సీజన్ లక్ష్యం 61,262 టన్నులు కాగా లక్ష్యానికి మించి ఇప్పటి వరకూ 65,007 టన్నులు సరఫరా చేశామన్నారు. ఈ సెప్టెం బర్ నెలకు సంబంధించి ఎరువుల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్టు వివరించారు. గత నెల 28వ తేదీన జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు, ఇతర సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన జిల్లా అధికారు లతో సమీక్ష నిర్వహించారు. గడిచిన సర్వసభ్య సమా వేశంలో సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు పరిష్కారం చూపి, స్పష్టమైన లిఖిత పూర్వక సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాలకు, గ్రామా లకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ చేయాలని, జిల్లా, డివిజన్, మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, ఎక్కడైనా నిర్ల క్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలని, డీలర్లు బ్లాక్ చేస్తే లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. సిఆర్జెడ్ నిబంధనలకు లోబడే తీరప్రాంత గ్రామాలలో భూము ల రిజిస్ట్రేషన్లు జరగాలని ఆదేశించారు. బిఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు, నీటిపారుదల శాఖలలో ఏళ్ల తర బడి పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గా లను సూచించాలని ఈ విషయంలో ఉదాసీనంగా ఉంటే ఆయా అధికారులపై చర్యలు తప్పవని, పనులు పూర్తి చేయడానికి ముందుకు రాని కాంట్రాక్టర్లను తొలగించాలని హెచ్చరించారు. ఉపాధి హామీ జాబ్ కార్డుల మంజూరులో సరళంగా వ్యవహరించాలని సూచించారు. ఆశా వర్కర్లు జాబ్ చార్ట్ ఆధారంగా పని చేసేలా పర్యవేక్షించే బాధ్యత డిఎంహెచ్ఓ దేనని కలెక్టర్ స్పష్టం చేశారు. పలు నిబంధనలు కారణంగా కరువు మండలాలుగా ప్రకటించే అవకాశం లేని మండలాలకు పంటల బీమాను వర్తింపచేయాలని ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. ఈ సమా వేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, డిసిఓ నగేష్, డిఎంహెచ్ఓ డాక్టర్ మీనాక్షి, జిల్లా రిజిస్ట్రార్ కిల్లి మన్మధరావు, వ్యయసాయ శాఖ జేడి కే.శ్రీధర్, నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్ రావు, డ్వామా పీడీ ఎన్.వి.చిట్టి రాజు, డిఈఓ తిరుమల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

* దొంగతనాలపై పూర్తి స్థాయి నిఘా
* అసాంఘిక కార్యకలాపాలు నిరోధిస్తాం
* సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో చైతన్యం
* వినాయక మండపాలపై నిబంధనలు పాటించాలి
* టెక్కలి సీఐ అంబటి విజయ్ కుమార్




**టెక్కలి, సెప్టెంబర్ 4 (వార్త):** అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ముఖ్యంగా యువతను పెడదారి పట్టిస్తున్న మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా పెడతామని టౌన్ సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం టెక్కలి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మండలంలో ఈ మధ్య దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. మరిన్ని సీసీ కెమెరా ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగంగా మద్యం తాగడం, అనుమతి లేని బెల్టు షాపులు, కళాశాలలో, బస్టాండ్‌లో ఈవ్‌టీజింగ్, వివిధ జంక్షన్ లో వద్ద ట్రాఫిక్, మాదకద్రవ్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెడతానని అన్నారు. మైనర్ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలతో రోడ్లపైకి వస్తే ఆ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలకు విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. గణేష్ ఉత్సవ సింగిల్ విండో సిస్టం ఆన్లైన్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మండపాలు వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజు మండపం వద్ద తప్పనిసరిగా రాత్రి సమయంలో కమిటీ మెంబర్లు ఉండాలని సూచించారు. హుండీ రాత్రిపూట మండపాలలో ఉంచకూడదని తెలిపారు. ఊరేగింపు సమయాలలో ట్రాఫిక్‌కి అంతరాయం కలగకూడదని, బాణాసంచాలు కాల్చకూడదని, రాత్రి 11 గంటల కల్లా వినాయక విగ్రహ నిమజ్జనం పూర్తి చేసుకోవాలని అన్నారు. విగ్రహం వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.



## పూర్వవిద్యార్థుల సహకారం మరువలేం

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 4 (వార్త):** స్కూలు అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుమల చైతన్య అన్నారు. విద్యార్థుల కోసం ఐదున్నర లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశాలను బుధవారం డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూలు విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి కూడా చేయాలన్నారు. సంపాదించడం కన్నా ఉన్నంతలో సమాజానికి మనం ఏం ఇచ్చామనే అంశం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని ఆ దిశలో పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొగిరి సుగుణాకర్‌రావు అన్నారు. స్కూలు అభివృద్ధి కోసం విద్యార్థులకు ప్రోత్సాహాలు అందించడం, ఉపాధ్యాయులకు అన్ని విధాల అండదండలు అందిస్తూ పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి తమకెంతో నూతన ఉత్సాహానిస్తున్నదని ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ దేవ దత్తానంద్ తెలిపారు. తరగతి గదిలోనే దేశ భవితవ్యం నిర్మితమవుతుందన్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భావనతో తాము పూర్తిగా ఏకీభవిస్తామని, ఎందరో మహానుభావులను జాతికి అందించిన ఈ పాఠశాలలో మరింత విశిష్టమైన వ్యక్తులు తయారయ్యేలాగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీజేకే మూర్తి, జామి భీమశంకర్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పేర్ల కామరాజు, పాలిశెట్టి మల్లిబాబు, ఢిల్లీ భాస్కరరావు, చెబోలు బాబ్జి, కె.ఫల్గుణ రావు, కె.ఎల్.ఎన్. మూర్తి, ఎం.శ్రీనివాసరావు, టి.బలమురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ




**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 4 (వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఐఎల్ఓ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులను మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారవడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు గురించి అలాగే వ్యాపారంలో రాణించటానికి కావలసినటువంటి వివిధ రకాల అనుమతులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు మాట్లాడుతూ ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్నటువంటి వ్యాపార అవకాశాల గురించి అలాగే ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం గురించి, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసినటువంటి నియమ నిబంధనలు గురించి అలాగే ఉత్పత్తి సామర్థ్యము, సేల్స్ మార్కెటింగ్‌పై వివరిస్తున్నామన్నారు. జిల్లా ఉపాధి అధికారి సుధ మాట్లాడుతూ యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకుని వారి భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎల్.బి. అగ్రో ప్రొడక్ట్స్ ఎండి గీతా శ్రీకాంత్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, పి.బి.సాయి శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, ఐ.ఎల్.వో మాస్టర్ ట్రైనర్, మోహన్ కుమార్, ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి కోఆర్డినేటర్ శేషగిరి రావు, ఏ.డి.ఎస్.డి.ఓ చంద్రమౌళి, ఏ.పీ.ఎస్.ఎస్. డి.సి సిబ్బంది పాల్గొన్నారు.

## వీక్షిత్ లక్ష్యంపై దృష్టి సారించాలి

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 4 (వార్త):** వీక్షిత్ ఆంధ్రా 2047 విజన్ లక్ష్యంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషిచేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పథక సంచాలకుడు ఎం.కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక రైతుబజార్ దరి పట్టణ మహిళా సామాజిక వనరుల కేంద్రంలో మెప్మా జిల్లా సిబ్బందికి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులకు, పట్టణ సమాఖ్యల ఆర్పీలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పి.డి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, మెప్మా రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాలలో భాగంగా పట్టణ స్వయం సహాయక సంఘాలు, వీధి విక్రయదారులు, విభిన్న ప్రతిభావంతులలో సుస్థిర జీవనోపాధులు పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్.బి.యు సర్వేలో గుర్తించిన నిరుద్యోగ ఔత్సాహికులతో సంఘాలు ఏర్పాటు చేసి, వారికి బ్యాంకు ఋణ సౌకర్యం కల్పించడం, యాచకులతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి కూడా బ్యాంకు ఋణ సౌకర్యం కల్పించడం ద్వారా 2047 నాటికి భిక్షాటన లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు. నిరాశ్రయులను ఆదుకునేం దుకై రాత్రి వసతి గృహాలను ఏర్పాటుకు సంబంధిత మునిసిపల్ కమిషనర్ల సమన్వయంతో కృషిచేయాలన్నారు. పట్టణ జీవనోపాధుల మెరుగుకై అర్బన్ మార్కెట్లు, మహిళా మార్టులు, ఓ.ఎన్.డి.సి ఈ కామర్స్, ఎగ్జిబిషన్లు, వంటి నిర్వహణ ప్రతి నెలా చేపట్టేలా చూడాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో మెప్మా పరిపాలనాధికారి ఎస్.వి.రమణ, అకౌంటెంట్ ఏ.వెంకటరావు, జిల్లా సిబ్బంది రాము, వెంకటరావు, భాస్కరరావు, విజయకుమారి పాల్గొన్నారు.

# తిరుపతికి.. పలాస జీడిపప్పు

*** టెండర్ దిక్కించుకున్న పలాస జీడిపప్పు వ్యాపారి**

*** మళ్లీ 45 ఏళ్ల తర్వాత వెంకన్న లడ్డూలో జీడిపప్పు వినియోగం**



**పలాస సెప్టెంబర్ 4(వార్త):** తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదానికి అవసరమయ్యే జీడిపప్పును పలాస నుంచి సరఫరా కానుంది.

రోజుకు మూడు టన్నుల జీడిపప్పును తిరుపతి లడ్డు తయారుకు అవసరమవుతుంది. ఈ మేరకు గత మూడు రోజుల కిందట గ్లోబల్ విధానంలో టెండర్లను పిలిచారు. పలాసకు చెందిన వ్యాపారి ఈ టెండరును దక్కించుకున్నారు. అయితే 45 ఏళ్ల కిందట ఇదే పలాస నుంచి జీడిపప్పును తిరుపతి లడ్డు తయారు కు పంపించేవారు. అయితే అప్పటి వ్యాపారస్తులు జీడిపప్పులు కల్తీ కావడం వల్ల తిరుపతి దేవస్థానం నిర్వాహకులు పలాస జీడిపప్పు అనుమతులను రద్దు చేసినట్టు తెలిసింది. ప్రస్తుతం 45 ఏళ్ల తర్వాత పలాస జీడిపప్పుకు తిరుపతి దేవస్థానం లడ్డూ తయారుకు అనుమతించడం వల్ల వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





## రహదారులు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**హిరమండలం, సెప్టెంబరు4(వార్త):** పాతపట్నం నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల పరిధిలో గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవింద రావు అన్నారు. బుధవారం కిట్టాలపాడు పంచాయతీ కూర్మ గ్రామం నుంచి అంతకాపల్లి వరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు కోటిరూపాయలతో సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మండలంలో మారు మూల ప్రాంతాల్లో రహదారులు లేని గ్రామాలను గుర్తించి రహదారుల నిర్మాణాలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణాలను నాణ్యతగా చేపట్టాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శైలజ, ఎంపీపీ తూలుగు మేనక, జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు, సర్పంచ్ మల్లిపురం రామారావు, మండల తెదేపా అధ్యక్షుడు యాళ్ల నాగేశ్వరరావు, సుంకరి కోటీశ్వరరావు,దారపు ఢిల్లేశ్వరరావు,యందవ తవిటయ్య, తంగి రమేష్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకే ప్రాధాన్యం



**హిరమండలం, సెప్టెంబరు4(వార్త):** పరిసరాల పరిశుభ్రతకే ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ అన్నారు.బుధవారం హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలో పాతహిరమండలంతో పాటు పలు వీధుల్లో చేపడుతున్న పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టెక్కలి డివిజన్ పరిధిలో అన్ని గ్రామాల పరిధిలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.వ్యాధులు సంభ వించకుండా ఉండేందుకు ముందుస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలి పారు. అలాగే వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పరిసరాల పరిశుభ్రత చేపట్టే సమయంలో యాప్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.శ్రీరామచంద్రమూర్తి, జూని యర్ సహాయకుడు ఎ.నర్సింగరావు ఉన్నారు.

## 78 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 4 (వార్త): టీచర్స్‌డేను పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను విద్యా శాఖ ఎంపిక చేసింది. వివిధ క్యాడర్లకు చెందిన 78 మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేయనున్నారు. గతేడాది 39 మందికి ఇవ్వగా ఈసారి 78 మందిని ఎంపిక చేశారు. శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ పురస్కారాలు అందజేస్తారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొననున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నరేంద్ర పట్నాయక్

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 4(వార్త):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కోలిగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎమ్ నరేంద్రనాథ్ పట్నాయక్ ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డునకు ఎంపిక చేశారు. నరేంద్రనాథ్ పట్నాయక్ భార్య వాసంతి పట్నాయక్ బిర్లంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. తనకు అవార్డు రావడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. మరింత బాధ్యతతో పని చేస్తారని అన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**కొత్తూరు, సెప్టెంబరు 4 (వార్త):** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొత్తూరు పంచాయతీలోని పలు వీధులలో ఎటువంటి అంటూ రోగాలు ప్రభలకుండా ఉండెందుకు కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి తగు చర్యలు తీసుకున్నారు. ముందు జాగ్రత్తగా పలు వీధుల కాలువలలో నీరు నిల్వ లేకుండా చేసి దోమల మందు స్ప్రే చేయిపించి అలానే బ్లీచింగును చెల్లించటం జరిగింది. గ్రామ ప్రజలు కూడా తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసారు.

# ఎన్నాళ్లీ.. ఈ అవస్థలు?

## తోటూరు రోడ్డుతో నరకయాతన

**సోంపేట,సెప్టెంబర్ 4(వార్త):** సిరిమామిడి పంచాయతీ తోటవూరు గ్రామం నుంచి పక్కనే ఉన్న గ్రామాలకు వెళ్లేందుకు ఆ గ్రామస్థులకు అవస్థలు తప్పడం లేదు. ఐదేళ్ల క్రితం ఈ గ్రామం నుంచి అటు ఎకువూరు వెల్లేందుకు రహదారి పనులు ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. కొద్ది పాటి వర్షం పడితే రోడ్డు పై అడుగు తీసి అడుగు వేసేందుకు గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు ఎర్రముక్కాం తారురోడ్డు నుంచి ఎకువూరు వరకు కేవలం రెండు కిలోమీటర్ల ఉంటుందని. నియోజవర్గానికి శివారు ప్రాంతం అవడం వల్ల ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎకువూరు వద్ద ఉప్పుటేరు పై వంతెన పనులు పూర్తయితే తప్ప ఇక్కడ పనులు ప్రారంభించడానికి అధికారులు నుంచి కాంట్రాక్టర్లకు అనుమతి లేదని పై కారణంగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన. గ్రామస్తులు అభ్యర్థన మేరకు స్థానిక ఎమ్మెల్యే అశోక్ ఎన్నికల ముందు రహదారి దుస్థితి స్వయంగా పరిశీలించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాకపోకలకు వీలు కలిపించేలా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి గ్రామస్తులు ఇబ్బందులు తొలగించాలని సంబంధించిన అధికారులకు ఎమ్మెల్యే



సూచించారు. అనంతరం అధికారులు వచ్చారు చూసారు వెల్లారు పరిస్థితి ఏ మాత్రం మారలేదు. ఇక్కడ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వం లో ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని, ఆరోగ్య ఎమర్జెన్సీ విషయంలో కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితిలో ఈ రహదారి ఉంది. సుమారు 8 గ్రామాలకు చెందిన ప్రయాణికులకు రాకపోకలు సాగిస్తున్నారు.ఇబ్బందులు తప్పట్లేదు. రాష్ట్రం లో ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వంలో నైనా రోడ్డు బాగు చేస్తారని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు






## మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వర్ణమణి ఇంటిపై దాడి

**ఇచ్ఛాపురం,సెప్టెంబర్ 4(వార్త):** మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి దాడికి ప్రయత్నించారు. తన ఇంటి పక్కన ఉన్న షెడ్ లో కారుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంగులతో ఉన్న లాభాల అనే అక్షరాలపై నల్ల రంగు పూశారు. ఇంటి ముందున్న ఆంజనేయుడు, వినాయకుడు బొమ్మలపై కూడా రంగులు పూశారు. మృత, తదితర అక్షరాలను గోడలపై రాసి బెదిరింపులకు పాల్పడ్డారని లాభాల స్వర్ణమణి తెలిపారు. ఇంటి ఎదురుగా టాక్సీ స్టాండ్ లో విశ్రాంతి షెడ్ నిర్మాణం జరుగుతుండడంతో తాను ప్రశ్నించగా కొంతమంది డ్రైవర్లు తనతో ఘర్షణకు దిగారన్నారు. ఇటువంటి దాడులకు భయపడేది లేదని ఎవరైనా నేరుగా తలపడాలని హెచ్చరించారు.ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఆసుపత్రి సిబ్బందికి గాయాలు



**ఇచ్ఛాపురం,సెప్టెంబర్ 4(వార్త):** స్థానిక ఆర్.బెలగాం పిహెచ్‌సి సిబ్బందికి బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఆసుపత్రి సిబ్బంది అదే హాస్పిటల్లో పనిచేస్తున్న సూపర్వైజర్ తల్లి చనిపోవడంతో పరామర్శించడం కోసం ఆటో బుక్ చేసుకుని సన్యాసిపుట్టుగ గ్రామం వెళ్తుండగా మార్గమధ్యంలో స్కై డ్రాప్ దగ్గరికి చేరేసరికి ఆటో టర్నింగ్ పాయింట్ వద్ద లారీకి వెనుక భాగాన ఢీ కొట్టి బోల్తా పడింది. దీంతో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఇచ్ఛాపురం టౌన్ ఎస్ ఐ చిన్నం నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటకలో సత్తా చాటిన ఉద్దానం బాలిక హాసిని

**మందస, సెప్టెంబరు4 (వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణ పురం పంచాయతీ మల్లేనవారిపేట గ్రామానికి చెందిన తండ్రి మల్లేన దేవరాజు,తల్లి గౌతమి కుమార్తె మల్లేన హాసిని కబడ్డీ పోటీల్లో సత్తా చాటింది. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారిలో ఇటీవల అండర్-12 జాతీయ కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో హాసిని కెప్టెన్గా కబడ్డీ జట్టు ఈ పోటీల్లో పాల్గొంది. ఫైనల్లో మంచి ఈ జట్టు విజేతగా నిలవడంతో హాసిని మంచి ప్రతిభ చూపింది.





తనదైన శైలిలో కబడ్డీ పోటీల్లో జట్టును విజేతగా నిలవడంతో వెన్నెముకగా నిలిచిన హాసిని స్థానికులు అభినందించారు.

## గ్రంథాలయ స్థలానికి కంచె

**కొత్తూరు,సెప్టెంబర్, 4 (వార్త):** మెట్టూరు పంచాయతీ బిట్ 2 గ్రామానికి ఇటీవల గ్రంథాలయం స్థలంను కేటాయించారు. గత ప్రభుత్వ రాజకీయ నాయకులు ఆ స్థలాన్ని కబ్జా చేశారు. ఈవిషయమై పలువురు ఫిర్యాదు కూడా చేశారు. అయితే మెట్టూరు బిట్ 2 యూత్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దాదాపు 5వేల రూపాయలు ఖర్చు చేసి కంచెను వేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వజ్జ బాలకృష్ణ, సర్వేయర్ రంజిత్ కుమార్, అసోషియన్ ప్రెసిడెంటు గవర మోహన్ రావు, జనరల్ సెక్రెటరీ ఇసై ప్రశాంత్ కుమార్, సెక్రెటరీలు గవర హరిక్రిష్ణ,గవర సుమన్, గండివలస పవన్ కుమార్, యర్లంకి శోభన్ పాల్గొన్నారు.

## థియేటర్లలో మౌలిక వసతులు లోపిస్తే చర్యలు

**ఇచ్ఛాపురం,సెప్టెంబర్ 4(వార్త):** సినిమా థియేటర్లలో మౌలిక వసతులు లోపిస్తే థియేటర్ సీజ్ చేస్తామని పలాస ఆర్టిఓ భరత్ నాయక్ హెచ్చరించారు. బుధవారం ఆయన ఎల్ మార్క్స్ సినిమా హాల్, పూర్ణ థియేటర్ లలో ఆకస్మిక తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా లైసెన్స్ గడువు కోసం తనిఖీలు నిర్వహించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండాలని తాగునీటి సౌకర్యం ఉండాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని టికెట్ ధరలు అధిక రేట్లు అమ్మితే చర్యలు



తప్పవని హెచ్చరించారు. క్యాంటీన్, పాన్ షాప్ లలో రేట్లు అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ సదుపాయాలపై ఆరా తీశారు. పూర్ణ థియేటర్ యజమాని పూర్ణ, ఎల్ మార్క్స్ ఓనర్ టుట్టులతో మాట్లాడారు. ఆయన వెంట తహశీల్దార్ వెంకటరావు ఉన్నారు.

## మరువాడకు బస్సు పునరుద్ధరణ

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 4( వార్త):** మండలంలో తీర ప్రాంతానికి అనుకుని ఉన్న మరువాడ పంచాయతీ కి ఆర్టీసీ బస్సును ఎట్టకేలకు పునరుద్ధరించారు. గతంలో ఈ పంచాయతీ ప్రజలకు టెక్కలి, నరసన్నపేట బస్సులు నడిచేవి. అయితే గత ప్రభుత్వం హయాంలో నరసన్నపేట తిరిగే బస్సు నిలిపి వేశారు. దీనితో ఈ ప్రాంతం మత్యాకారులకు తీవ్ర ఇబ్బందులు వచ్చాయి. పలు మార్లు ఈ విషయం స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టిలో పెట్టిన సమస్య తీరలేదు. కాగా ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి స్థానిక సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమరావు లు తీసుకు వెళ్లి బస్సు నడపాలని కోరారు. ఈ మేరకు మంత్రి ఆదేశాలు తో మరువాడ పంచాయితీ కి బుధవారం 2 గంటలకు అదే బస్సు పునరుద్ధరణ చేశారు. దీనితో మరువాడ పంచాయతీ ప్రజలు తో పాటు చుట్టుపక్కల ప్రజానీకం కూడా హర్షం వ్యక్తం చేసారు.

## హరిపురంలో దొంగతనం

**మందస, సెప్టెంబరు 4 (వార్త):** మందస మండలంలోని హరిపురంలో ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. బజారువీధి సమీపంలో గల నల్ల మోహనరావు కుటుంబంతో సహా ఇటీవల క్యాంప్ వెళ్లారు. బుధవారం తిరిగి వచ్చేసరికి దొంగలు పడినట్టు గుర్తించారు. సుమారు 8 తులాల బంగారంతో పాటు ఇతర వస్తువులు కూడా చోరీ అయినట్టు మందస పోలీసులకు మోహనరావు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎస్.కె.ఖాదర్ బాషా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం చేరుకుని, వేలుముద్రలు తీసుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఖాదర్బాషా చెప్పారు.

జాతీయ వార్త
శ్రీకాకుళం

## వరం సేవలు ఆదర్శం

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 4 (వార్త):** పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు అంధవరపు వరాహ నరసింహం (వరం) అందించిన సేవలు శ్రీకాకుళం నగరవాసులకు నిత్యం గుర్తుంటుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. వరం జయంతి సందర్భంగా బుధవారం శ్రీకాకుళం నగరం ఏడు రోడ్ల కూడలిలో ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులతో కలసి పూలమాల వేసి నివాళు లర్పించారు. వరం కుమార్తె, పురపాలక సంఘం మాజీ అధ్యక్షురాలు పైడిశెట్టి జయంతి, కుమారులు అందవరపు వరప్రసాద్, సంతోష్ సమకూర్చిన తోపుడు బండ్లను పేదలకు పంపిణీ చేశారు. కుటుంబం తరపున అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.మూడు లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించి చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు. కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, తెదేపా నాయకులు పీవీ రమణ, మాదారపు వెంకటేష్, జనసేన, భాజపా నాయకులు కోరాడ సర్వేశ్వరరావు, పైడి వేణుగోపాలం, మాజీ కౌన్సిలర్లు అంబటి లక్ష్మీరాజ్యం, పాండ్రంకి శంకర్, డాక్టర్ జామి భీమశంకరరావు, కోరాడ రమేష్, మల్లా చక్రవర్తి, పిల్లల నీలాద్రిరావు, ఊణ్ణ నాగరాజు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ

***సభ్యత్వ నమోదులో శ్రీకాకుళం ముందుండాలి * పార్టీలో చేరేందుకు యువత ఆసక్తి * పార్టీ ఏపీ ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు * శ్రీకాకుళంలో సభ్యత్వ నమోదు ప్రారంభం**



**శ్రీకాకుళం, సెప్టెంబరు 4 (నేడు న్యూస్):** బీజేపీ సభ్యత్వ నమోదు దేశవ్యాప్తంగా ప్రారంభమైందని, పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ ఏపీ ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదులో శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండాలని కోరారు. బీజేపీ సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాధవ్ మాట్లాడుతూ ప్రపంచంలో 5వ అతి పెద్ద ఆర్థిక దేశంగా ఎదిగిందన్నారు. దేశ భవిష్యత్ కోసం బీజేపీ అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పారు. పార్టీలో చేరేందుకు అన్ని వర్గాలకు చెందిన ఆసక్తితో ఉన్నారని తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా బుధవారం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమైందన్నారు. పార్టీ శ్రేణులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రజలు పార్టీలో చేరేలా చూడాలని కోరారు. సభ్యత్వ నమోదు జిల్లా కమిటీ కన్వీనర్ చల్లా వెంకటేశ్వరరావు సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రణాళికను వివరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర నాయకులు పైడి




వేణుగోపాలం, జిల్లా ఇన్చార్జి విజయానంద్ రెడ్డి సభ్యత్వ నమోదు ఎలా చేసుకోవాలి అన్న దానిపై వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జీ, శవ్వాన ఉమామహేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతపల్లి దుర్గారావు గాంధీ, సలాన రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు సాధూ కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, కొరాయి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి కృష్ణప్రసాద్, జిల్లా కోశాధికారి చిగిలిపల్లి రాజేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరాడ అప్పలరాజు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్లు గొద్దు భాగ్యలక్ష్మి, డాక్టర్ సలాన శరత్, సూరపు నాయుడు, సీనియర్ బిజెపి నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, పైడి రాజారావు, మండల అధ్యక్షులు చింతాడ అప్పారావు, లోలుగు సింహాచలం. గోవింద, జగన్, పూజారి చెల్లయ్య, బైరీ అప్పారావు, మహిళా మోర్చా నాయకులు పేడాడ సూర్యకుమారి, మంగి లక్ష్మీరెడ్డి, బి.రాజేశ్వరి, భవన నిర్మాణ కార్మిక జిల్లా సెల్ కన్వీనర్ గురుగుబెల్లి రాజు, ధార్మిక సెల్ కన్వీనర్ పి.విజయకుమార్, ఆర్టిషన్ సెల్ జిల్లా కన్వీనర్ అల్లక దుర్గా ప్రసాద్, సంపతిరావు తేజా, కిల్లి లక్ష్మణరావు, యండ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి సరళ, మురళీ మోహన్, ఆదినారాయణ, అప్పారావు, జిల్లా ఐటీ ప్రముఖ్ రావాడ పురుషోత్తం, పండి యోగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్దానంలో కిడ్నీ వ్యాధి.. పరిశోధనలు ప్రారంభించాం

*** ఏడాదిలోగా కిడ్నీ వ్యాధి మూలాలు తేలుతాయి * జిల్లా కలెక్టర్ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ * కిడ్నీ బాధిత ప్రాంతాలకు శుద్ధజలాలు అందించండి: ఎమ్మెల్యే శిరీష**



**పలాస, సెప్టెంబర్ 4(వార్త):** ఉద్దానంలో మూత్ర పిండాల వ్యాధిపై పరిశోధనలు ప్రారంభమయ్యాయి.. ఉద్దాన ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదు.. అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కిడ్నీ వ్యాధిపై రీసెర్చ్ బృందం కాశీబుగ్గలోని కిడ్నీ ఆసుపత్రికి చేరి పరిశోధనలు ప్రారంభించిందని తెలిపారు. కాశీబుగ్గ కిడ్నీ పరిశోధన కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా ప్రోగ్రాం మేనేజర్ బాలాజీ కిడ్నీ వ్యాధిపై చేస్తున్న పరిశోధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి ఎందుకు వస్తుందో తెలుసుకునేందుకు వీలుగా గ్రామాల్లో పర్యటిస్తూ రక్తం, యూరిన్, మట్టి ఇక్కడ గాలిలోని తేమ శాతం తదితర అంశాలపై నమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధి మూలాలను కనుగొనేందుకు దిల్లీకి చెందిన జార్జి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కొలంబియా విశ్వవిద్యాలయ పర్యావరణ ఆచార్యుడు లెక్స్ వాన్ జీన్ బృందంతో పరిశోధనలు చేపట్టారన్నారు. ఇక్కడ ఆసుపత్రితో పాటు మున్సిపాలిటీలో తాగునీరు కోసం తగిన ప్రణాళికలు తో పలాస మున్సిపాలిటీకు సుజల నీరు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి మేరకు ఉద్దానంలోని మూత్ర పిండాల వ్యాధి గ్రస్తులకు మేలు చేసేందుకు పరిశోధనలు పూర్తిస్థాయిలో జరుగుతాయన్నారు. మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ పరిశోధనల ఫలితాలు రావడానికి ఏడాది అవుతుందని, ఉద్దానం ప్రాంతం కవిటి మండలంలో వ్యాధి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని తెలిపారు. చిన్నారుల నుంచి మూత్రం, సీరం క్రియేటిన్ పరీక్షలు చేస్తే బాగుంటుందన్నారు. ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ఉద్దానంలో కిడ్నీ వ్యాధి తీవ్రత తగ్గించేందుకు శుద్ధజలం పూర్తి స్థాయిలో అందజేస్తే మేలన్నారు. నీటి సమస్య అధికంగా ఉన్న పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రత్యేకంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష అనంతరం పరిశోధన కేంద్రంలో ఆచార్య లెక్స్ వాన్ జీన్ నేతృత్వంలో ప్రయోగాల తీరును వివరించారు. ఆర్డీవో భరత్‌నాయక్, పరిశోధన కేంద్రం సూపరింటెండెంట్ అల్లు పద్మజ, ఆర్ఎంవో కె.మోహన్‌బాబు, క్షేత్ర అధికారి సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త దుర్గారావు, తెదేపా నాయకులు బాబూరావు, ఎల్.కామేశ్వరరావు పాల్గొన్నారు.

### కలెక్టర్ దృష్టికి కిడ్నీ ఆసుపత్రి సమస్యలు

జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ కిడ్నీ ఆసుపత్రి పర్యటనలో భాగంగా కిడ్నీ ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ పలు ఆసుపత్రి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆసుపత్రిలో ఆసుపత్రి ఒక విభాగం వద్ద వాటర్ ఫిల్టర్ ఉందని, నాలుగు అంతస్థులు ఉండడంతో రోగులు తాగునీరుకి కిందకి రావలసి వస్తుందన్నారు. ప్రతీ ఫ్లోర్‌లో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆసుపత్రికి ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

### కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో పరిశోధన

కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో ద గ్లోబల్ ఇనిస్టిట్యూట్ వైద్యబృందం ఆధ్వర్యంలో బుధవారం పరిశోధనలు ప్రారంభమయ్యాయి. పలాస, వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లోని కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో ఐదు రోజులు పాటు ఈ పరిశోధనలు చేస్తున్నారు. కొలంబియా యూనివర్శిటీ పర్యావరణ శాస్త్రవేత్త లెక్స్వేన్ గైడ్‌గా వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల పాటు సిబ్బందికి కిట్లు వినియోగంపై శిక్షణ ఇచ్చిన అనంతరం గ్రామాల్లో వారికి ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు తీసుకెళ్లారు. ముందుగా ఆయన బృందం కిడ్నీ రోగులతో మాట్లాడారు. అనంతరం మట్టి, నీరు. ధూళి సేకరించి ప్రయోగశాలకు తరలించారు. పలాసలో ఉన్న కిడ్ని పరిశోధన కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరికరాలతో పరిశోధనలు నిర్వహించారు. కిడ్ని వ్యాధిగ్రస్తుల నుంచి యూరిన్, రక్తనమూనాలు సేకరించారు. వాటిలో ఎంత మేరకు వ్యాధి కారకాలు ఉన్నాయో గుర్తించి వాటిపై పరిశోధించనున్నారు. ఐదు అంశాలపై ఈ పరిశోధన జరుగుతుందని గ్లోబల్ ఇ నిస్టిట్యూట్ వైద్యాధికారి డాక్టర్ జి.బాలాజి విలేకర్లకు తెలిపారు. తొలుత పలాస మండలంలో ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. అమెరికా నుంచి దిగుమతయిన 120 పరీక్ష కిట్లను మొదటగా వినిగిస్తున్నామన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413